జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 10 | జూన్ | 2025 | పేజీలు: 20

నార్లాపూర్ నిర్వాసితుల పునరావాస పనులను
# వేగవంతం చేయాలి
## మంత్రి జూపల్లి కృష్ణారావు
2





జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి
# భారత్ బాటలు
### హైదరాబాద్‌లోని జీఎస్ఐలో 'నెక్స్ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025' సదస్సును ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్9 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ బండ్లగూడ-నాగోల్ లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (జీఎస్ ఐటీఐటీఐ)లో 'నెక్స్ట్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025: అన్ లాక్ ఎర్త్ హిడెన్ ట్రెజర్స్ ' సదస్సును కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ..మిగతా 20లో

విద్యార్థులకు
# నాణ్యమైన విద్యను అందించాలి
## సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క
### పాఠశాలల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్, జూన్09 (ప్రజా జ్యోతి):** ఉద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ మంత్రి ధనుసరి సీతక్క అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయం నుండి పాఠశాలల పునః ప్రారంభం చర్యలు,పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,మహిళల అభ్యున్నతికి చేపట్టిన సౌర విద్యుత్తు ప్లాంట్ల,పెట్రోల్ పంపులు ఏర్పాట్లు,స్వయం సహాయక మహిళా సంఘాల భవనాల నిర్మాణాలు,స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది మహిళల ను చేర్చడం, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం,సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ..మిగతా 20లో

సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులను
# కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి):** వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆదివారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను ఆయన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ..మిగతా 2లో



ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణపు
# పనులు పూర్తి చేయాలి
## రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**గద్వాల జూన్09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణపు పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభి వృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) సి.ఎస్.రామకృష్ణారావులతో కలిసి బడి బాట,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ..మిగతా 2లో



ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి
## ప్రజావాణిలో 96 దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ జూన్9 (ప్రజా జ్యోతి (ప్రతినిధి):** ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ..మిగతా 2లో



## నార్లాపూర్ నిర్వాసితుల పునరావాస పనులను వేగవంతం చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావ్



నాగర్ కర్నూల్, జూన్ 09 (ప్రజా జ్యోతి): పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన నార్లపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల పునరావాస పనులను వేగవంతం చేయాలని పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటిపారుదల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లూర్ శివారులోని టన్నెల్ సమీపంలోని ప్రస్తుత ప్రతిపాదిత పునరావాస ప్రాంతంలో కాకుండా ఎత్తైన ప్రాంతంలో ఇండ్ల స్థలాలను కేటాయించాలని బోడబండా తండా గ్రామపంచాయతీ పరిధిలోని సున్నపు తండా,దూల్యానాయక్ తండా, అంజనగిరి తండా,వడ్డె గుడిసెలు గ్రామాలకు చెందిన 117 మంది నిర్వాసితులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రభుత్వ అటవీ భూముల్లో ఉన్న ఎల్లూర్,నార్లాపూర్ గ్రామాల నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినప్పటికీ వారికి పరిహారం చెల్లించలేదని,పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎల్లూరు– నార్లాపూర్ రిజర్వాయర్ల మధ్యన ఉన్న బోడబండ తండాను రీ లోకేట్ చేయాలని నిర్వాసితులు విన్నవించారు.నిర్వాసితుల విజ్ఞప్తులను పరిశీలించి పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను మంత్రి జూపల్లి ఆదేశించారు.ఎల్లూరు నుంచి బోడబండ తండా, బోడబండ తండా నుంచి మూల చింతపల్లి రోడ్ అధ్వన్నంగా తయారైందని మంత్రి దృష్టికి తీసుకురాగా,వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ కృష్ణారెడ్డి,నీటిపారుదల స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్,చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి



మొదటి పేజీ తరువాయి...

సన్మానించారు. సోమవారం ఢిల్లీ నుండి హైదరాబాద్ కు తిరిగి వచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసారు.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించి మంత్రిగా మీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. మంత్రివర్గంలో తనకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మంత్రి సతీమణి లలితతో పాటు కుమారులున్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణపు పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని,చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు.పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని,దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని,వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు







చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్,సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన,ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు,గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని,పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కొత్త మహిళా సంఘాలు ఏర్పాటుకు కృషి చేయాలి అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు కోసం వేగవతంగా చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,జిల్లాలో పాఠశాల విద్యార్థుల కోసం 52 వేల ఏకరూప దుస్తులు అవసరం కాగా,ఇప్పటి వరకు 42,000 దుస్తులను కుట్టి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.మరో 10 వేల దుస్తులను రెండు రోజులలో పూర్తిచేసే ఈ నెల 12వ తేదీన విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయాలన్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందిర మహిళా శక్తి భావన నిర్మాణ పనులు చేపట్టి బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేయడం జరిగిందని,నవంబర్ మాసంతం వరకు భవన నిర్మాణం పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.మహిళా సంఘాల సభ్యులచే పెట్రోల్ పంపులు నిర్వహణ కోసం రెండు వేరు వేరు స్థలాలను గుర్తించడం జరిగిందని, త్వరలో అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు,ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు,పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద,వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో 96 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ, వ్యవసాయ శాఖ,పంచాయతీ రాజ్, ఇతర శాఖల కు సంబంధించి దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల



సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలంలో డెంగ్యూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, త్రాగు నీటి వనరుల వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు పంచాయతీ రాజ్ శాఖ పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి. ఓ లను మండల ప్రత్యేక అధికారులు సమీక్షించాలని అన్నారు.పదిమంది కంటే ఎక్కువ ఉన్న పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను పరిశీలించేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ లలో ఉన్న మహిళ సభ్యులలో కొత్తగా వచ్చిన వారి వివరాలు అప్డేట్ చేసి మహిళా, శిశు సంక్షేమ శాఖకు పంపించాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్.సి., ఎస్.టి.,బి.సి., మైనార్టీ కార్పొరేషన్ ద్వారా యూనిట్ ల గురించి కొనుగోలు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


ఈ కమిటీ లు సమావేశం జరిపి యూనిట్ ల కొనుగోలు సంబంధించి డి.పి.ఆర్ సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రారంభంలో

# యూనిఫాంలు సిద్ధం

**65 వేల విద్యార్థులకు ఇప్పటికే 61వేల, యూనిఫామ్ లు తయారైనవి**




**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 9(ప్రజా జ్యోతి):** పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి చేర్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం,యుడిఐ కింద మూల్యాంకనం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధివిధానాలపై పలు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళా శక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ...జిల్లాలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు 65 వేల యూనిఫాంలు అవసరం ఉందని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మిగతావి పాఠశాల పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళలను ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మోమిన్ పే ట్ జూన్ 9 ప్రజా జ్యోతి** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం భూభారతిరెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల తహసీల్దార్ రవీందర్. డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చీమలదరి చక్రంపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో రైతులకు పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించడం కోసం సదస్సులో వినతి పత్రాలను సమర్పించారు. రైతులు విరాసత్, సాదా బైనమా, పాసుబుక్కులో తప్పులు ఉన్న, కబ్జాలో ఉండి పాసుబుక్కులు రానివారు, సర్వే సర్వే నంబర్లు తప్పులు, భూమి ఎక్కువ తక్కువ విస్తీర్ణం, ఒకరి భూమి మరొకరికి పాసుబుక్కులో నమోదు కావడం వంటి సమస్యలు ఉన్నవారు సదస్సులో ఫిర్యాదు చేస్తే ఆ రైతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోవర్ధన్ , ఆర్ ఐ సరిత, జూనియర్ అసిస్టెంట్లు, అలవేలు, మౌనిక, మహేష్ గౌడ్, సునీత, మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు రైతులు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమలను విస్మరించిన కాంగ్రెస్

**కురుమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మధు**



**కొడంగల్ జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కురుమలకు మంత్రివర్గంలో ఒక్కరికి కూడా చోటు ఇవ్వకపోవడం కురుమలను విస్మరించడమే అని కురుమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మధు అన్నారు, సోమవారం కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజుల తర్వాత రెండవ స్థానంలో ఉన్న కురుమలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణం అన్నారు, రాష్ట్రములో కురుమలు 70 నుండి 80 లక్షల వరకు ఉన్నారని, కురుమ సామాజిక వర్గం అభ్యున్నతికి తప్పకుండా మంత్రి పదవి కేటాయించాలన్నారు, 5000 కోట్ల నిధులను కేటాయించి కురుమల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కురుమలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. నామినేట్ పదవుల్లో కురుమలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు, ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో కురుమలను పట్టించుకోవడంలేదని తెలిపారు, కురుమలను పట్టించుకోకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## పాఠశాలలకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఎంపీడీవో విజయలక్ష్మిమండల విద్యాధికారి బి మల్లేశం




**మోమిన్ పేట్ జూన్ 9 (ప్రజా జ్యోతి)** మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకుయూనిఫామ్ ఎంపీడీవో విజయలక్ష్మిఎంఈఓ బి మల్లేశం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ బి మల్లేశం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం కంటే ముందే యూనిఫామ్ ప్రభుత్వం అందిస్తుందని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా అందరికీ సరిపోయేలా యూనిఫామ్ వచ్చాయని పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేయాలని తెలిపారు గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అల్పాహారం మధ్యాహ్న భోజనం యూనిఫామ్ తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నానందున విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేరేలా ప్రోత్సహించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు రమేష్ వీరేశం మదన్ బాబురావు హనుమంత్ రెడ్డి మండల వనరుల కేంద్రం సిబ్బంది శ్రీనివాస్ బుచ్చయ్య జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాది కిడ్నాప్

# కేసును చేదించిన వనస్థలిపురం పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 09 (ప్రజా జ్యోతి)** ఓ న్యాయవాది కిడ్నాప్ కేసును సకాలంలో చేదించి కిడ్నాపర్లను రిమాండ్ కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి. మహేష్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం సరస్వతీ నగర్ ఎస్ఎన్ఆర్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పాలడుగు నారాయణ ను కొందరు దుండగులు కిడ్నాప్ చేసి కారులో ఎత్తుకెళ్లారు.ఈ కిడ్నప్ వ్యవహారానికి కుత్బుల్లాపూర్ మేడ్చల్ లోని ఓ భూమి వివాదమే కారణమని ఆయన తెలిపారు.2020 సంవత్సరంలో మేడ్చల్ కుత్బుల్లాపూర్ లోని ఒక భూమి విషయంలో నారాయణ మధ్యవర్తిగా వ్యవహరించి కోటి రూపాయలు తీసుకొని అగ్రిమెంట్ చేయించినట్లు తమ ప్రాథమిక విచారణలో వెలడైందన్నారు .ఈ క్రమంలో భూమి అగ్రిమెంట్ కు సంబంధించిన విషయంపై మాట్లాడకుండా నారాయణ నాన్చుతున్నాడని,కోటి రూపాయలు తీసుకొని కూడా స్పందించకపోవడంతోనే ఈ కిడ్నాప్ వ్యవహారం జరిగినట్టు ఆయన తెలిపారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, కిడ్నాప్ వ్యవహారంపై మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చేందుకు మరింత లోతుగా దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ టి.మహేష్ తెలిపారు.



# నూతన మంత్రి వాకాటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ మెంబర్ ఎం రమేష్ మహారాజ్

### ఎం రాకేష్ మారాజ్ మాజీ జెడ్పిటిసి




**బషీరాబాద్ జూన్ 9 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకటి శ్రీహరి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ మెంబర్, తెలంగాణ టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం రమేష్ మహారాజ్, ఎం రాకేష్ మహారాజ్ మాజీ జెడ్పిటిసి.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**యాలాల్ జూన్ 9 ప్రజా జ్యోతి** భూ భారతిలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. భూభారతి కింద రెవెన్యూ సదస్సుల్లో భాగంగా యాలాల్ మండలం కిష్టాపూర్ లో రెవెన్యూ సదస్సు చేపట్టగా, తాసిల్దార్ వెంకటస్వామి ఆర్ఐ వేణుతో కలిసి సోమవారం దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. అనంతరం ప్రజల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకువచ్చిందని తహసిల్దార్ తెలిపారు. రైతులు భూసమస్యలను పరిష్కరించడానికి భూభారతి చట్టంలో ప్రతీ సమస్యకు పరిష్కారం ఉందన్నారు. భూరికార్డులను పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలు వీలైనంత త్వరలో కలెక్టర్ ఆదేశాల మేరకు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా, రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# తయారీ యూనిట్‌ను విస్తరిస్తున్న క్వాంటం ఎనర్జీ




**హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** ఈవి ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు చెందిన ఈవీ స్టార్టప్ క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ 2 లక్షల యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో మహేశ్వరంలో తన అత్యాధునిక తయారీ సదుపాయాన్ని విస్తరిస్తున్నట్లు క్వాంటం ఎనర్జీ ఎండీ చక్రవర్తి చుక్కపల్లి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో విస్తృత ఉపాధి అవకాశాలను కలిగిస్తూ పరిశ్రమల కోసం తెలంగాణ విజన్‌కు మద్దతిస్తుందని తెలిపారు.

# భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తాం

### జీవన్గి గ్రామంలో 26, రెడ్డి ఘనపూర్, మల్కన్ గిరి 10 భూభారత్ దరఖాస్తులు

### తహశీల్దార్ షాహిదా బేగం



**బషీరాబాద్ జూన్ 09 ప్రజా జ్యోతి** భూసమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తామని బషీరాబాద్ తాసిల్దార్ షాహిదా బేగం అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో సోమవారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ షాహిదా బేగం మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు ఎవరైతే అప్లికేషన్ పెట్టుకున్నారో వారి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పై అధికారులకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జీవన్గి, షాపుర్ 26, రెడ్డి గణపుర్ మల్కన్ గిరి,10, మొత్తం 36 భూభారతి దరఖాస్తులు వచ్చాయి, వీటిలో ఎక్కువగా డిఎస్ పెండింగ్ ఉన్నాయి, ల్యాండ్ ఎక్స్టెంట్, విరసత్, ఇంకా కొన్ని ఇతర సమస్యలు ఉన్నాయి కాబట్టి ఇచ్చిన దరఖాస్తులన్నీ పరిష్కారం అయ్యేటట్లు చూస్తానని తాసిల్దార్ అన్నారు. జీవన్గి162,238 సర్వే నంబర్ కు సంబంధించిన దరఖాస్తులన్నీ పరిశీలించి కొత్త పాసుబుక్కులు వచ్చేటట్లు చూస్తానని తహసిల్దార్ పేర్కొన్నారు, రెడ్డి ఘనపూర్, మల్క న్ గిరి గ్రామ రెవెన్యూ సదస్సులో ఉపతాసిల్దార్ రుక్సానా బేగం, ఆర్ఐ సుధా రాణి,



సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సర్వేర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, గోవింద్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి మాట్లాడుతూ మా జీవన్గి గ్రామంలో ఎక్కువగా ఎస్సీల భూములు 162, 238, సర్వేనెంబర్ సంబంధించిన కొత్త పాస్ బుక్కులు రాక సుమారు 12 సంవత్సరాలు అవుతుంది రైతుబంధు రైతు బీమా రాక చాలా నష్టపోయారు దయచేసి వీరికి కొత్త పాస్ బుక్కులు వచ్చేటట్లు చూడాలని తహసిల్దార్ ను కోరడమైనది. ఇట్టి విషయంపై తప్పకుండా న్యూ పాస్ బుక్ లో వచ్చేటట్లు చూస్తానని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ బిచ్చప్ప, అంజలయ్య, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్, రికార్డ అసిస్టెంట్ మున్యప్ప, అనంతయ్య, శ్యామ్ హనుమంతు, జీవన్గి గ్రామస్తులు బసప్ప, కురుపతి, అనంతరెడ్డి, అనంతప్ప, వసంతప్ప, భీమప్ప, నర్సింలు, అంజిలప్ప, నర్సింలు అంజిలప్ప, మొగులప్ప, బలరాం, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు



**కొడంగల్ జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్:** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలింకో) ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో బాలికల ఉన్నత పాఠశాలలో ఏదైనా ఒక రోజు సోమవారం దివ్యాంగులకు సహాయ ఉపకరణములకై ఎంపిక శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రోజు శిక్షణ శిబిరానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జయసుధ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియిజకవర్గంలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చే ప్రతి ఒక్క దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, బీపీఎల్ రేషన్ కార్డ్, యుడిఐడి కార్డు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. భారత ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అయిన బ్యాటరీ వీల్ చైర్స్, మోటరైజ్డ్ ట్రై సైకిల్స్, హ్యాండ్ ప్రొపైల్ట్,ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను ఈ శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు అందివ్వడం జరుగుతుందన్నారు. సహాయక ఉపకరణాలు పొందుటకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ రోజు ఎంపిక శిబిరానికి 154 మంది దివ్యాంగులు వివిధ సహాయ ఉపకరణాల కోసమై అప్లికేషన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ ప్రాజెక్ట్ సిడిపిఓ రజిత, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు

# పెంపు కోసం టిపిటిఎఫ్ కళా జాత



**రాయపోల్ జూన్ 9 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, తల్లిదండ్రులను చైతన్యపర్చడానికి టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిపిటిఎఫ్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా టీపిటీఫ్ కళజాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యతలకు నిలబడు హక్కులకై కలబడు నినాదంతో ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సంస్థ.గత కొన్ని దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంతో సహా అనేక సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని ప్రజలకు అండగా నిలబడిన సంస్థ టీపీటీఎఫ్ అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బడులను కాపాడుకోవలనే ఉద్దేశ్యంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే ఆలోచనలను విరమించుకొని,పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు రామచంద్రం,రాజులు, గజ్వేల్ జొన్ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్,ఎల్లయ్య, నర్సింలు గౌడ్, మల్లయ్య,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, కళాజాత బృందం సభ్యులు సత్తయ్య,శంకర్,ప్రవీణ్, సిద్దులు,ఉపాధ్యాయులు నవీన్,ప్రభాకర్,అమరేందర్, రాజేందర్, కరుణకర్,వరప్రసాద్, కిరణ్, ఏఏపిసి చైర్ పర్సన్ సువర్ణ, మాజీ సర్పంచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కోసం

# టిపిటిఎఫ్ కళా జాత



**రాయపోల్ జూన్ 9 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, తల్లిదండ్రులను చైతన్యపర్చడానికి టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిపిటిఎఫ్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా టీపిటీఫ్ కళజాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యతలకు నిలబడు హక్కులకై కలబడు నినాదంతో ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సంస్థ.గత కొన్ని దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంతో సహా అనేక సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని ప్రజలకు అండగా నిలబడిన సంస్థ టీపీటీఎఫ్ అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బడులను కాపాడుకోవలనే ఉద్దేశ్యంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే ఆలోచనలను విరమించుకొని,పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు రామచంద్రం,రాజులు, గజ్వేల్ జొన్ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్,ఎల్లయ్య, నర్సింలు గౌడ్, మల్లయ్య,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి,

కళాజాత బృందం సభ్యులు సత్తయ్య,శంకర్,ప్రవీణ్, సిద్దులు,ఉపాధ్యాయులు నవీన్,ప్రభాకర్,అమరేందర్, రాజేందర్, కరుణకర్,వరప్రసాద్, కిరణ్, ఏఏపిసి చైర్ పర్సన్ సువర్ణ, మాజీ సర్పంచ్ ప్రవీణ్, బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పెంచిన బస్సు ఛార్జి లను వెంటనే ఉపసంహరించుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి



**తాండూర్ జూన్ 09 ప్రజా జ్యోతి :-** పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలపై భారం మోపి విధంగా ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి పేద ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము చేపడుతామని హెచ్చరించారు.

## ఇంటింట బడి బాట కరపత్రం పంపిణీ కార్యక్రమం



**సిర్గాపూర్ జూన్ 09(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని పిఎస్, యుపిఎస్, ఉన్నత పాఠశాలలో భాగంగా బడి-బాటలో విద్యా శాఖ ఇచ్చిన కార్యక్రమాల షెడ్యూల్డ్ ప్రకారం బడి ఈడు ఉన్న పిల్లల ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో నమోదు చేయ్యాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. జడ్పి.హెచ్.ఎస్ సిర్గాపూర్ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం గురునాథ్, మహేందర్, కొండాపురం వెంకట్ రావ్, సిఆర్పి శివ కుమార్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అలాగే ఎంపీపీస్ సిర్గాపూర్, ఎంపీ, యుపిఎస్ బొక్కస్ గామ, సుల్తానాబాద్, అంతర్గావ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సోమవారం రోజు బడి-బాట కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల నమోదు పెంచుటకు అందరూ కలిసి కట్టుగా ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కలిసి సమిష్టిగా కృషి చేస్తున్న వారికి ఎంఈవో నాగారం శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

## ఎస్ఎస్సిలో టాపర్లకు సన్మానం



### విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలి

### వీరశైలింగాయతి లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటేల్



**సంగారెడ్డి , జూన్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని వీరశైవ లింగాయతి లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ అన్నారు. సోమవారం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి లో టాప్ ర్యాంకర్లకు సన్మానం, ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఎస్ఎస్సి లో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లికార్జున్ పార్టీలు మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్సి లో 500 మార్కులకు పైన తెచ్చుకున్న విద్యార్థులకు సన్మానించడం జరిగిందని, వారికి మొమెంటులోని ప్రధానం చేయడం జరిగింది అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని మంచి విద్యావంతులు రాబోయే రోజుల్లో మంచి నాయకుడిగా, ఉద్యోగస్తులుగా మారి ప్రజా సేవలు అందిస్తారన్నారు.

ఇలా చేయడం ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని, అలాగే వారి నైపుణ్యం కూడా మెరుగుపడుతుందన్నారు . రాబోయే రోజుల్లో పై చదువుల్లో కూడా వీరు మంచిర్యాంకులు సాధిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగ లింగ బలిజ సంఘం రాష్ట్ర నాయకురాలు వీరమణి , నాయకులు అమర్నాథ్, శేఖర్ , మధు, అశోక్ బాబు విద్యార్థులు శరత్ కుమార్ , హంసిని తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల సిపిఎస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక





**కోడంగల్ జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల యూనియన్ ఉద్యోగ, ఉపాధ్యాయ సమావేశంలో ఈరోజు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఇల్లూరి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి సమావేశంలో సి పి ఎస్ సంఘ ఆవిర్భావం ఆవశ్యకత మరియు సంఘము బలోపేతం గురించి మరియు పాత పెన్షన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడం పై చర్చించడం జరిగింది.

ఇట్టి సమావేశంలో ఫ్యామిలీ పెన్షన్ లోని లోపాల, ప్రభుత్వం చెల్లించే మ్యాచింగ్ గ్రాంట్స్ జమ కాకపోవడం ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరుస్తున్న గురించి, సి పి ఎస్ ఉద్యోగులకు సంబంధించిన విషయంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. త్వరలో వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలియ జేయడమైనది. ఇట్టి కార్యక్రమం నందు వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల నూతన టీజీ సీపీఎస్ ఈయు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలుపుతూ మండల కార్యవర్గం శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు , అశోక్ ప్రధాన కార్యదర్శి , చంద్రశేఖర్, నిఖిల్ మనోహర్ ఉపాధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు శ్రీవాణి, మహిళా ఉపాధ్యక్షులు బానోత్ కృప, కరుణాకర్ అసోసియేట్ ప్రెసిడెంట్, ప్రవీణ్ కుమార్ సంయుక్త కార్యదర్శి , శ్రీకాంత్ సెక్రటరీ, మధుసూదన్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్ నగేష్ , ఈసీ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన పలువురు మండల నాయకులు**

రేగోడు:(ప్రజాజ్యోతి ) జూన్ 09 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ



మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు మేరకు సోమవారం రేగోడ్ మండల కేంద్రంలో 40 మంది లబ్ధిదారులకు గ్రామ సెక్రెటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ %ాూజా% చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, %ాూజా% వైస్ చైనీ చైర్మన్ నాల్చేరువు రాధా కిషన్, మండల కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఫాజిల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, నాయకులు నారాయణ, హరీష్ కుమార్, చిదిరే కృష్ణ, దశరథ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**





మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 09 : బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు.అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించా లని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# భారతదేశంపై అమెరికా పెత్తనం ఏమిటి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**గద్వాల జిల్లా బంగ్లా రాజకీయాలను అట్టడుగు కులాలు ఏకమై వారిని గద్దెదించాలి**

**బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలయింది వచ్చి అట్టడుగు కులాలపై దౌర్జన్యాలు ఎక్కువైనాయి**

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 09: భారతదేశ విదేశాంగ విధానంలో అమెరికా పెత్తనం ఏంటని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు,సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక అనంత కన్వెన్షన్ హాల్ లో జిల్లా కమిటీ సభ్యులు జి,రాజు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారె మాట్లాడుతూ,భారత్ పాక్ మధ్య తన చొరవతోనే యుద్ధం ఆగిందన్న ట్రంప్ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు భారతదేశ విదేశాంగ విధానంపై అమెరికా పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. భారతదేశం జపాన్ వెనక్కి నెట్టి ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ దేశంలో పెరుగుతున్న ఆర్థిక సామాజిక అంతరాలకు గల కారణాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని 80



శాతం సంపద 20 శాతం పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల దగ్గర ఉంటే 80 శాతం పేదలు కుడు గూడు గుడ్డకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన గత 11 సంవత్సరాలలో దేశంలో అట్టడుగు కులాలపై దాడులు దౌర్జన్యాలు పెరిగాయని ప్రజల మధ్య విద్వేషాలు నింపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పెంచారని విమర్శించారు.మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు ఐక్యం కావాలని ప్రజాస్వామ్య శక్తుల బలోపేతంతోనే విద్వేశ రాజకీయాలకు చరమగీతం పాడగలమని అన్నారు.రాజ్యంలోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు,యుద్ధం సమస్యలకు పరిష్కార మార్గం కాదని ప్రపంచంలో యుద్ధం జరుగుతున్న దేశాలలో పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు యువత భావోద్వేగాలకు లోనూ కాకుండా సమస్యలకు మూలాలు అన్వేషించాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆర్థిక పరిస్థితి పేరుతో వెనకడుగు వేయడం సరైనది కాదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా పేదలపై పెత్తనం చెలాయిస్తున్న అగ్రకుల బంగ్లా రాజకీయాలకు వ్యతిరేకంగా అట్టడుగు కులాలు ఐక్యమై ప్రజా పోరాటల ద్వారా వారిని గద్దె దించాలని పిలుపునిచ్చారు అంతకుముందు జమ్మిచేడు నుండి ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు జాన్ వెస్లీ ని గద్వాల పట్టణం వివిధ రాజకీయ పార్టీల నాయకులు సామాజిక ప్రజా సంఘాల నేతలు కలుసుకొని ఘనంగా సన్మానించి వివిధ ప్రజా సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్ శ్రీరామ్ నాయక్, జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి,జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్,పరంజ్యోతి,వీవీ నరసింహ,మద్దిలేటి, ఉప్పేర్ నరసింహ,నర్సద, ఈదన్న,రమేష్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం

నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి ) జూన్ 09 :నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తా లో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గీతా పారాయణం,లలితా సహస్రనామావళి, చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం శివరాంపల్లి గంగమణి నారాయణ కుటుంబ సభ్యులు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు. కాగా నారాయణ్ ఖేడ్ పట్టణానికి చెందిన నేచురల్ క్రీ పాయింట్ ఓనర్ సోమసిద్దు 50 స్టీల్ ప్లేట్లను భక్తుల సౌకర్యార్థం వితరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మార్కండేయ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన సభ్యులు..**



నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల మార్కండేయ ప్రాంగణంలో ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని ప్రకృతిని మనం కాపాడితే అదే ప్రకృతి మనందరిని కాపాడుతుందన్నారు. ఇందులో భాగంగా రావి, త్రిదళం, మర్రి, మేడి, కానుక మొక్కలు నాటినట్లు చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మార్కండేయ ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

**దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు**

**స్థానిక కార్పొరేటర్ కి, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143,144,145 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బందే కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136,143,144,145 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికితోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారుల పైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు.

జిహెచ్ఎంసి అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# టీచర్ల సర్దుబాటు పై విద్యా శాఖకు వినతి

**సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ**

**ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి**

**ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం**



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 9 ఎస్ జి టి యు ఆధ్వర్యంలో టీచర్ ల సర్దుబాటు విషయమై విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా ని మరియు డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ , నరసింహ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు.ఇట్టి వినతిపత్రాన్ని స్వీకరించిన విద్యాశాఖ సెక్రటరి మరియు విద్యాశాఖ డైరెక్టర్ వివరణ ఇస్తూ, జులై 31 వరకు జరిగే విద్యార్థుల నమోదు ప్రక్రియను బట్టి తదుపరి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జీరో ఎన్రోల్మెంట్ కారణంగా మూసివేయబడ్డ పాఠశాలలను తిరిగి ప్రారంభించాలనే ఉద్దేశంతో అట్టి పాఠశాలలకు ఇప్పుడు తాత్కాలిక సర్దుబాటు చేస్తూన్నామని వారు తెలిపారు. జులై 31 తర్వాత ఆయా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టే ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని తెలిపారు. అదే కాకుండా ఎస్ జి టి యు తరపున బడిబాటలో భాగంగా ఐదు వరకటిలా సాంస్కృతిక కళాజాత బృందాలని సమాకూర్చాలని కోరగా వెంటనే స్పందించిన పాఠశాల డైరెక్టర్ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఎస్ జి టి యు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ముందస్తు బడిబాట కార్యక్రమం గురించి ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో నిజామాబాదు జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, సిద్దిపేట అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్, సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, సత్యనారాయణ గార్లు పాల్గొన్నారు.

# పింఛన్ కోసం కలెక్టర్ ఆఫీస్కు వచ్చిన అంతర్గాం వృద్ధురాలు



సిర్గాపూర్ జూన్ 09(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గాం గ్రామానికి చెందిన కంట్రపల్లి భద్రవ్వ అనే వృద్ధురాలు సోమవారం కలెక్టరేట్ కు వచ్చి పింఛన్ మంజూరు చేయ్యాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసింది. గత రెండేళ్ల కిందట ఆమె భర్త మొగులయ్య మృతి చెందాడు. గతంలో భర్తకు పింఛన్ వచ్చేదని, ఆయన మృతి చెందాక వితంతు పింఛన్ సైతం మంజూరు చేయ్యలేదని ఆమె అన్నారు. పలుమార్లు ఎంపీడీఓకు చెప్పినా పట్టించుకో లేదని ఫిర్యాదు చేసింది. పింఛన్ మంజూరు చేయ్యలని అధికారులను కోరుతుంది.

# సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డికి పదోన్నతి....!



సిర్గాపూర్ జూన్ 09(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డికి సీఐగా పదోన్నతి కల్పిస్తూ మల్టీజోన్ -2 ఐజీ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐగా పదోన్నతి పొందిన వెంకట్ రెడ్డి సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ను కలిశారు. పదోన్నతితో బాధ్యత పెరుగుతుందని క్రమ శిక్షణతో పని చేయ్యాలని ఎస్పీ సూచించారు.

# కేజీబివిలో చేరండి




జగదేవపూర్: జూన్ 09(ప్రజాజ్యోతి) గ్రామాల్లో పేద కుటుంబాలకు చెందిన బాలికలు జగదేవపూర్ కేజీబీవీ పాఠశాలో చేరాలని కేజిబివి పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పీర్లపల్లిలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి స్రవంతి మాట్లాడుతూ జగదేవపూర్ కేజీ బీవీ లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి దాకా సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు అనుకూలంగా అన్ని వసతులు సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. నాణ్యమైన భోజనంతోపాటు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినిలు ప్రభుత్వం కల్పిస్తున్న కేజీబీవీ పాఠశాలలో చేరాలని అభ్యర్థించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాలిక అదృశ్యం.. గంటలో చేదించిన పోలీసులు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)జూన్ 09** ఆరేళ్ల బాలిక అదృశ్య ఘటన ఆచూకిని నర్సాపూర్ పోలీసులు గంటలో చేదించారు.పట్టణానికి చెందిన కాట్రోత్ వసంత, మోహన్ దంపతుల కుమార్తె అక్షి(6) తల్లి మందలించడంతో ఇంటి నుండి పారిపోయింది.తల్లి ఎంత వెతికిన ఆచూకీ లభించక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్'ను ఆశ్రయిం చింది.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అదృశ్యమైన బాలికను గంట సమయం వ్యవధిలో వెతికి తల్లి చెంతకు చేర్చారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

### గజ్వేల్ ఏసిపి నర్సింలు





**రాయపోల్ జోన్ 9 ప్రజా జ్యోతి:** ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. సోమవారం రాయపోల్ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు ఉదయం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించి హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్సైలు శ్రీరామ్ ప్రేమ్ దీప్, రఘుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# నూతన లైబ్రరీ భవన నిర్మాణంకు 30 లక్షలు మంజూరు

### జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణంకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 30 లక్షల నిధులు మంజూరైనట్లు జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి సోమవారం తెలిపారు. నూతన లైబ్రరీ భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 5.81 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**రాజేంద్రనగర్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం పనిచేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 5 కోట్ల 81 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లకు సోమవారం శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయలేని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా మున్సిపల్ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య విద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కాలనీలో సిసి



రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి పైప్లైన్లను నూతనంగా ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధిలో మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, స్థానిక నాయకులు కలిసికట్టుగా ముందుకు రావడం ఎంతో సంతోషమన్నారు. నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న నీలం మధు ముదిరాజ్

### మృతుడి కుటుంబానికి ఎన్ఎంఆర్ సోషల్ మీడియా తరఫున పదివేల ఆర్థిక సహాయం

### సహాయాన్ని అందజేసిన హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్ఎమ్ఆర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవెని శ్రీనివాస్



**హుస్నాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో 15 రోజుల క్రితం పోలు హరీష్ ముదిరాజ్ అనారోగ్య సమస్యలతో మృతి చెందగా ఈ విషయాన్ని హుస్నాబాద్ ఎన్ఎంఆర్ సోషల్ మీడియా టీం తెలుసుకొని మెదక్ కాంట్రిస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కు తెలపగా నిరుపేద కుటుంబానికి చెందిన పోలు హరీష్ కుటుంబానికి నీలం మధు ముదిరాజ్ స్పందించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఆ ఆర్థిక సహాయాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్ఎంఆర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవేని శ్రీనివాస్ ముదిరాజ్, హుస్నాబాద్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దొంతర వేణి శ్రీనివాస్ ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న నీలం మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సున్నపు రమేష్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కేశవేణి రమేష్ ముదిరాజ్, మేడవేణి ఆంజనేయులు ముదిరాజ్, పినికాసి పరుశరాములు, సున్నపు నాగయ్య, గంగరవేణి వీరమల్లు, బోయిని శివ, ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత అభివృద్ధి . వికాసం. ఆలోచన. ప్రగ్రతి. వంటి అంశాలపై షహీన్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం

### గ్రూప్ డైరెక్టర్ అబ్దుల్ మొయిజ్.

### ప్రత్యేక ఆహ్వానితులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్.



**కల్హేర్ జూన్9 ప్రజా జ్యోతి** షహీన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ మొయిజ్ పర్యవేక్షణలో షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో జరిగే వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నారాయణఖేడ్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ మొయిజ్ అన్నారు. విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీ సాయంత్రం 7 గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగే వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీసురేష్ కుమార్ షెట్కార్ కు ఆహ్వానించారు. షాహిన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో జరిగే వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలు హాజరుకావాలని,ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆఫ్ షాహిన్ గ్రూప్ షహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ డాక్టర్ అబ్దుల్ ఖదీర్, ప్రేరణాత్మక వక్త మునవర్ జమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడతారన్నారు. కావున అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని షహీన్ గ్రూప్ డైరెక్టర్ పిలుపునిచ్చారు .

# డాలర్ ప్రొటెక్ట్ రెయిన్‌గార్డ్ కలెక్షన్

## వర్షాకాలంలో కూడా స్టైలిష్‌గా ఉండండి

**శేరిలింగంపల్లి,జూన్ 09 (ప్రజాజ్యోతి):** డాలర్ ఈ బ్రాండ్ ఇన్నర్‌వేర్ విభాగంలో ఎంతో పేరుగాంచింది. మొదటి భారతీయ ఇన్నర్‌వేర్ కంపెనీ ఇదే. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డాలర్ ప్రొటెక్ట్ శ్రేణిలో భాగంగా రెయిన్‌గార్డ్ కలెక్షన్ ప్రవేశ పెట్టింది. ఇవి వర్షం నుంచి రక్షణే కాకుండా, చూడటానికి ఎంతో అందంగా కూడా ఉంటాయి. ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఫ్యాషన్‌తో కూడిన ఈ లైనప్ వర్షాల్లో వెంటనే తడవకుండా స్టైల్‌ను కోల్పోకుండా చేస్తుందన్నారు.వర్షంలో కూడా స్టైల్‌గా ఉండేలా సహకరిస్తుందని తెలిపారు.స్మార్ట్ ట్రెంచ్ కోట్స్ నుంచి తేలికగా తీసుకెళ్లదగ్గ పొంచోలు, ప్యాంట్, షర్ట్ ఉన్నాయన్నారు. పురుషులు, మహిళలు, పిల్లలు అందరికీఅనువైన దుస్తులు అందుబాటులో కలవన్నారు. వాతావరణం ఎలా ఉన్నా అనుకూలంగా, అందంగా కనిపించేలా రూపకల్పన చేసిన ఈ దుస్తులు మీ వర్షాకాల వార్డ్‌రోబ్‌కి చక్కటి ఎంపిక అవుతాయన్నారు.వర్షాకాలంలో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఈ డాలర్ రెయిన్‌గార్డ్ కలెక్షన్ రూపొందించామని తెలిపారు. దీని రూపకల్పనలో మన్నికకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.వర్షాల్లో అసౌకర్యం





లేకుండా స్వేచ్ఛగా తిరగడానికి ఇది సహకరిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు నమ్మదగిన దుస్తుల శ్రేణిగా నిలుస్తుందని తెలిపారు. ఇవి దేశంలోని అన్ని రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో రూ.199 నుంచి రూ.1599 వరకు అందుబాటులో కలవన్నారు.

ఒక చిన్న బ్రాండ్‌గా ప్రయాణం ప్రారంభించిన డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈరోజు భారత్‌లోని అగ్రగామి హోసియరీ, వస్త్ర తయారీ సంస్థల్లో ఒకటిగా ఎదిగింది. ప్రాథమిక దుస్తులు నుంచి అవుటర్‌వేర్ వరకు అన్ని రకాల దుస్తులను రూపొందించే సామర్థ్యం డాలర్‌దే. డాలర్ విజయంలో ఉన్న చరిత్ర ఒక వ్యాపార మార్పు, నిబద్ధత, ధైర్యం, సాధారణ మార్గాలకంటే ముందుకు వెళ్లే ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

# ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు

**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1బస్తీలో ఈ నెల 16న జరిగే కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు తెలిపారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి యజమానులను కలిసి ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తులకు కచ్చితంగా ఓటేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మాచర్ల



విష్ణు మాట్లాడుతూ బస్తీలో ప్రధానంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని నిరంతరం బస్తి వాసులకు అండగా ఉంటానని అయన హామీనిచ్చారు. ఇంటి యజమాను అందరూ ఆలోచించి బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థికి ఓటు వేయాలని మాచర్ల విష్ణు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంటి యజమానులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశీర్వాద్ ఆటా బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సినీ నటి స్నేహ

**ముషీరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు




ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్ఠతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్ఠత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు. గోధుమ పిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

# ఆరునెలలుగా పట్టించుకోని అధికారులు..ప్రజా ప్రతినిధులు



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్ 9 ( ప్రజా జ్యోతి )** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని వైశ్య బ్యాంకు కాలనీ లో కాంట్రాక్టార్ల కక్కుర్తి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆరునెలలుగా రోడ్ల పైన మురుగు పరుగు పెడుతున్నది , దీంతో ఈ ప్రాంత కంపుకొడ్తున్నది , దీనికి తోడు దోమల బెడద పెరుగుతూ స్థానిక ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు , ఈ దుస్థి సుమారు ఆరునెలలుగా వున్నా సంబంధిత అధికారులు ఈ వైపుకు కన్నెత్తి చూడటం లేదు అని ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు , ఈ విషయం పైన పలుమార్లు సోషల్ మీడియాలలో పెట్టిన అధికారులలో చలనం లేదు అని స్థానికులు వాపోతున్నారు , ఇప్పటికైనా అధికారుల స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించి ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని చుట్టుప్రక్కల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# భూ భారతితో ప్రజలకు సత్వర న్యాయం

**చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ**

## చేవెళ్లలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



**చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 తో ప్రజల భూ సమస్యలకు సత్వర న్యాయం లభిస్తుందని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని తహసిల్దార్ ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో, నయాబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో రేగడి ఘణపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గుండాల గ్రామంలో 25 దరఖాస్తులు, రేగడి ఘనపూర్ గ్రామంలో 31 దరఖాస్తు స్వీకరించామని తెలిపారు. గుండాల గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును చేవెళ్ల ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రైతుల యొక్క భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ... భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. గ్రామాలలో భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారుల పట్ల అధికారులు సత్ ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పవన్, రెవెన్యూ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొలి రోజు సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు

### హుస్సేన్ సాగర్‌లో 16వ ఎడిషన్ మాన్‌సూన్ రెగట్టా ప్రారంభం



హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) : హుస్సేన్ సాగర్‌లో 16వ ఎడిషన్ మాన్‌సూన్ రెగట్టా సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం ఏడు విభాగాల్లో 127 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. తొలి రోజు ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్-19 మిక్స్‌డ్ డబుల్ క్లాస్‌లో తనుజా కామేశ్వర్, శ్రవణ్‌లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. తొలిమూడు రేసులనూ గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచారు. ఇదే విభాగంలో రాష్ట్రానికే చెందిన దీక్షిత కొమ్మరవెల్లి, గణేష్ పీర్లట్ల రెండో స్థానంలో నిలిచారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో లోకల్ సెయిలర్ రిజ్వాన్ మహమ్మద్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ఆకట్టుకున్నాడు.

# చిన్న మంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన పామేనా భీమ్ భరత్



మొయినాబాద్: జూన్ 9 (ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముగ్గు పోసి ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు తమాలి మానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, కేబుల్ రాజు ,జయరాం రెడ్డి, మండల ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షులు భిక్షపతి ముదిరాజ్ ,సురేష్ ,అజీజ్ నగర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,మాణిక్య రెడ్డి జైపాల్ రెడ్డి నరేందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి,

చిలుకూరు వీరభద్రస్వామి కనగల రాజు ప్రభాకర్ రెడ్డి వీరన్నపేట్ విఠల్ , చంద్రశేఖర్ అజీత్ నగర్ అశోక్ , తదితర నాయకులు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు,

# పరిగి ఎం ఎల్ ఏ రామ్మోహన్ రెడ్డి గారిని కలిసిన భీమ్ భరత్



షాబాద్ జూన్ 9(ప్రజా జ్యోతి) పరిగి ఎం ఎల్ ఏ రామ్మోహన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా భేటి అయిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రసాద్ ,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి

### సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములు 10 రోజుల్లో గుర్తించాలి

### జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పునఃప్రారంభం చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క

### బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క




మహబూబ్ నగర్ జూన్ 9 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )


ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క, సి.ఎస్ కే. రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

అంగన్వాడీలను బలోపేతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడీలను ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న కేంద్రాలను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ,

100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టరులు ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి. ఓ నర్సింహులు,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగిలోని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముందు బోధన్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకుల ఆందోళన

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడంతో నిరసన**

**బోధన్ నియోజకవర్గం లోని 35 మంది కాంగ్రెస్ నాయకులు పార్టీ పదవులకు ముక్కుమడి రాజీనామా**

**స్థానిక ఎన్నికల వరకు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే తీవ్ర పరిణామాలు**



రాజేంద్రనగర్, జూన్ 09 (ప్రజా జ్యోతి) : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగిలోని ఎన్సిసి అపార్ట్మెంట్ లో ఉంటున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి మహేష్ కుమార్ గౌడ్ నివాసం ముందు నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన, నిరసనకు దిగారు.

ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ముగ్గురికి మంత్ర పదవులు ఇవ్వడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదని దానిని నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇంటిముందు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని విధాల అడ్డదండలుగా ఉండి పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి చేసిన సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవిలో చోటు కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నో మంత్రి పదవులు చేసి మంత్రి పదవికి వన్నెతెచ్చిన సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర ఏర్పడ్డాక మంత్రి పదవి ఇవ్వకపోవడం ఆందోళన కలిగించిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కసారి గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చి సీనియర్ నాయకులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అవమానించడమే అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు స్థానిక సంస్థల ఎన్నికల వరకు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వక ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, నిజాంబాద్ నియోజకవర్గం నుండి లక్షలాదిగా తరలివచ్చి గాంధీభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు గంగ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, బోధన్ మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, ముబీర్ పటేల్, శ్రీనివాస్, నాగభూషణ్ రెడ్డి, సుధాకర్ రావు, హరించారి, శంకర్, వసంత రెడ్డి, శరత్ రెడ్డి, కిరణ్, కార్తీక్, ప్రమోద్, అశోక్, రామచందర్, రఫిక్, రాజేంద్ర కుమార్ గౌడ్, బాలకృష్ణ, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మా సర్కిల్‌లో పనులను పర్యవేక్షించండి

**జోనల్ కమిషనర్ సిపిఐ వినతిపత్రం.**




కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి)కుత్బుల్లాపూర్ ,గాజులరామారం సర్కిల్ లో సిపిఐ గా ఒకే సమస్యలు పై ఇప్పటికి 3సార్లు వినతిపత్రం,ఒకసారి ధర్నా చేసినప్పటికి నేటికీ సమస్య పరిష్కారం అవట్లేదని మీరైన స్పందించాలని నేడు ప్రజవానిలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సర్కిల్ పరిధిలో బహుళ అంతస్తులు పై చర్యలు శూన్యమని అవి అధికారులకు కాసులు కురిపిస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారని పిర్యాదులు ఇస్తే కనీసం స్పందన లేదని,రోడ్డు వెడల్పు చేసి వాహనాలు పార్కింగా కోసం ఉపయోగపడుతుందని, సీసీ రోడ్డు పై సీసీ రోడ్డు వేస్తున్నారని అధికారులు అశాస్త్రీయంగా కేవలం ప్రజల డబ్బులను దుబారా చేస్తున్నారని కావున సిపిఐ గా ఇచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలోసిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,కార్యవర్గ సభ్యులు కృష్ణ,శ్రీనివాస్,మనోహర చారీ,ప్రజానాట్యమండలి బాబు,ప్రభాకర్,యాదయ్య లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలి

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**






మొయినాబాద్ :జూన్ 9 (ప్రజా జ్యోతి ) సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే లబ్ధిదారులకు కేటాయిం చాలని,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ కలిసి కోరడం జరిగింది, కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జిల్లా హౌసింగ్ అధికారి చెప్పడం జరిగింది, రంగారెడ్డి జిల్లా హౌసింగ్ పీడీ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మొత్తం పూర్తి అయిందని కేవలం మంచినీటి సదుపాయం విద్యుత్ సరఫరా మాత్రమే మిగిలాయని వాటికి కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నిధులు కూడా మంజూరు చేశామని టెండర్లు కూడా పిలిచామని 10,15 రోజులలో మంచినీటి సదుపాయం విద్యుత్ సరఫరాకల్పించి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే కేటాయిస్తామని తెలిపారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హౌసింగ్ పీడీ గారికి సిపిఎం నాయకులు అల్లి దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం గండిపేట్ మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్ కుమార్, మహిళా నాయకురాలు అరుంధ, నాయకులు రవి సతీష్ రాజు కమలమ్మ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు రోడ్డు ప్రారంభించిన లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్,కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# స్టైఫండ్ ఇవ్వాలని పిఎమ్ఆర్ విద్యార్థుల ధర్నా

**యాజమాన్యం ఇంటెన్షిప్ స్టైఫెండ్ ఇవ్వాలని ఎంబిబిఎస్ విద్యార్థుల ధర్నా**



చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి): పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థుల సోమవారం పిఎంఆర్ కాలేజీలో ధర్నా చేపట్టారు. మెడికల్ కళాశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం... గత 11 నెలలుగా స్టైల్ రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వి వాంట్ స్టైఫెండ్ అంటూ... ప్లకార్డులు ప్రదర్శిస్తూ... కాలేజీ ప్రధాన ద్వారం వద్ద ధర్నాకు దిగారు. మెడికల్ కళాశాలలో ఇంటెన్షిప్ చేస్తున్న డాక్టర్స్ కి స్టైఫెండ్ ఇవ్వడం లేదని మెడికల్ విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. ఇంటెన్షిప్ చేసే విద్యార్థులకు ప్రతినెల రూ.25 వేల నేషనల్ మెడికల్ కౌన్సిల్ పే చేస్తుందని ఈ మొత్తం ఇంటెన్షిప్ చేస్తున్న విద్యార్థులకు ప్రతినెల ఇయాల్సి ఉంటుందని చెప్పారు. గత 11 నెలలుగా స్టైఫెండ్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే యాజమాన్యం మాత్రం మెడికల్ విద్యార్థులకు స్టైఫెండ్ ఈ విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలిసింది.

## ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ.. ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడుతన్నారు.నియోజకవర్గం ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



యాచారం, జూన్ 09 (ప్రజాజ్యోతి): రైతు ముంగిట శాస్త్ర వేత్తలు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ సహకారంతో వ్యవసాయ శాఖ సమన్వయంతో సోమవారం నజ్దిక్ సింగారం, మొండిగౌరెల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలలో నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమ నిర్వహించారు. పాల్గొన్న శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు మాట్లాడారు. పంటల్లో కృత్రిమ రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని మరింత ఉపయోగించాలన్నారు. సేంద్రియ వ్యవసాయం స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండడంతో పాటు పురుగుల పీడను తగ్గించి మొక్కలను రక్షించడంలో దోహదపడుతుందన్నారు. మైక్రో ఇరిగేషన్ సిస్టం, డ్రిప్ స్ప్రింక్లర్లను వాడడం ద్వారా నీటిపారుదల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. సేంద్రియ స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంతోపాటు పండుల, కోతుల బెడద నివారణ చర్యలను వివరించారు. ప్రభుత్వాల ద్వారా లబ్ది పొందే రైతు సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా వానాకాలం వంటల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, రాజేశ్వర్ నాయక్, కిరణ్ కుమార్, సునీత, ఎంఏఓ రవినాథ్, రైతులు పాల్గొన్నారు.

# ఏం అర్. పి. ఎస్ 31 ఏళ్ల సుదీర్ఘ పోరాట యాత్ర

### గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ, విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### ఏం అర్. పి. ఎస్. నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్



కల్హే ర్. 9.జూన్.ట ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం దళితుల కొరకు దేశ వ్యాప్తంగా బహుజనుల హక్కుల కోసం అనేక పోరాటాలు సాగించిన (మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి) 31 సంవత్సరాల విజయయాత్రను ఘనంగా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు, ఎస్సి వర్గీకరణ, ఆరోగ్యశ్రీ వంటి కీలక విజయాలను పురస్కరించుకుని, గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ, విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎం ఆర్ పి ఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ వెల్లడించారు.

**సాధించిన విజయాలు ప్రజల గర్వకారణం:**

ఎస్సి వర్గీకరణకు న్యాయపోరాటం, ఆరోగ్యశ్రీ ద్వారా బహుజనులకు వైద్య హక్కులసాధన... ఇవన్నీ. ఎమ్మార్పీఎస్ బలమైన నాయకత్వానికి, మాదిగ సామాజిక ఉద్యమానికి ఫలితాలు," అని జీవన్ కుమార్ పేర్కొన్నారు.

**కార్యక్రమ విశేషాలు:**

ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణవిజయోత్సవ ర్యాలీలు, చైతన్య నినాదాలు యువత, మహిళలు, బహుజన సంఘాల ఉత్సాహభరిత పాల్గొనడంఎం ఆర్ పి ఎస్ విజయాలపై ప్రజలకు అవగాహన కలిగించే ప్రబోధ కార్యక్రమాలుబహుజనుల గళంగా ఎం ఆర్ పి ఎస్ జీవన్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం గడిచిన ముప్పై ఏళ్లుగా బహుజనుల గళంగా మారింది. మాదిగ సామాజిక శ్రేణుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలిచి, ఎన్నో విజయాలు సాధించింది. ఇప్పుడు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఆ గర్వాన్నీ, ఆ చరిత్రనూ ప్రజలకు గుర్తుచేస్తున్నాయి.

ప్రజలకు పిలుపు"ప్రతి ఇంటి ముందు ఎం ఆర్ పి ఎస్ జెండా ఎగురాలి. ఇది జెండా కాదు ఇది మన గౌరవానికి, అస్తిత్వానికి, సాధించిన విజయాలకు గుర్తింపు. ఇప్పుడు ఒక్కటైనపుడు, భవిష్యత్ మరిన్ని విజయం మనదే!" అని ఆయన అన్నారు.

**ముందుకు అడుగులు చైతన్య యాత్ర కొనసాగుతుంది:**

ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జూన్ నెల అంతా కొనసాగుతాయి. అనంతరం బహుజన చైతన్య సభలు, విద్యార్థుల కోసం స్పెషల్ చైతన్య శిబిరాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో జనజాగరణ ర్యాలీలను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి



### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



సంగారెడ్డి , జూన్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- బూత్ స్థాయి అధికారులకు (బిఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, డి పి ఒ సాయిబాబా,రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బీరప్ప కామరాతి కల్యాణోత్సవం

### పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### జ్ఞాపికలు బహుకరించి సన్మానించిన నిర్వాహకులు



యాచారం, జూన్ 09 (ప్రజాజ్యోతి):

తమ్మలోనిగూడలో భక్త జన సందోహం నడుమ బీరప్ప కామరతి కల్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాల్లో వారు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు గైకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి అన్నారు. డోలు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు ఈ వేడుకలకు అత్యంత వైభవాన్ని తీసుకొస్తాయన్నారు. బీరప్ప కామరాతి కల్యాణం గొల్ల కురుమల సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుందన్నారు. వ్యవసాయానికి యోగ్యంగా వర్షాలు విస్తారంగా కురిసి స్వామి వారి కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని కోరారు. అనంతరం నిర్వాహకులు వారిని జ్ఞాపికలను బహుకరించి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణరెడ్డి, మాజీ సర్పంచ్ కాలే సంతోష మల్లేష్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, నాయకులు కల్లూరి శివ, కె ఆర్ గౌడ్, జగదీష్, ఖాజామొహమ్మద్, కురుమ సంఘం నాయకులు, భక్త జన సందోహం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

### తెలంగాణ చరిత్రలో ప్రప్రథమంగా

### కేబినెట్‌లో తొలిసారి నలుగురు ఎస్సీలు

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ మంత్రివర్గంలో దళితులకు 25 % కేటాయించిన సందర్భంగా గాంధీభవన్ లో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ

మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం అమలుకు అగ్రప్రాధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, సుదీర్ఘ కాలం తర్వాత పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీలతోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అన్నారు. సీఎం మినహా మిగతా 14 మంది మంత్రుల్లో 57 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలే అని, కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి కి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం అని, ఇందుకు ప్రస్తుత మంత్రివర్గ విస్తరణే నిదర్శనం అని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కొత్త మంత్రులకు, నూతన డిప్యూటీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చరిత్రలో ప్రప్రథమంగా కేబినెట్ లో తొలిసారి నలుగురు ఎస్సీలు ఉన్నారని, ఇప్పటికే ఎస్సీ వర్గానికి చెందిన భట్టి విక్రమార్క కి డిప్యూటీ సీఎంగా, దామోదర రాజనర్సింహ కి వైద్యారోగ్య శాఖ మంత్రిగా కేబినెట్ లో బాధ్యతలు చేపట్టారని అన్నారు. తాజాగా ఇదే సామాజిక వర్గానికి చెందిన వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్లో చోటు ఇచ్చారని అన్నారు. దీంతో తెలంగాణ కేబినెట్ లో దళితులు 26.66 శాతానికి పెరిగారని, కీలకమైన స్పీకర్ పదవి కూడా ఎస్సీ సామాజిక వర్గానికే ఇవ్వడం కాంగ్రెస్ ఘనత అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## బండి పృథ్వీ రాజ్ కేసులను ఎత్తేయాలి

### బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు ఘనపురం కృష్ణ

### బీఎస్పీ పార్టీని బలోపేతం చేయాలి గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,బండారి రాజు



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 09:** జోగులాంబ జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ సభ్యుడు ఘనపురం కృష్ణ హాజరైయారు.క్షేత్ర స్థాయిలో బీఎస్పీ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. పూలే,అంబేద్కర్ ల సిద్దాంతంను ప్రజలకు చేరువైయ్యేల కృషి చేయాలన్నారు.ప్రజలకు ఓటు హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బహుజన రాజధికారమే అంతిమ లక్ష్యంగా పని చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులను బానయిస్తుందాన్నారు.రాష్ట్ర ఈసీ సభ్యుడు బండి పృథ్వీ రాజ్ పై ఇటీవల నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని అన్నారు. ప్రభుత్వంను ప్రశ్నించే నాయకుల గొంతును ప్రభుత్వం నొక్కేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పక్కదారి పట్టించడానికి బిఎస్పీ నాయకులపై కేసులు,స్థానిక ఎన్నికలకు సిద్ధంగా బీఎస్పీ నాయకులు ఉండాలని జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,బండారి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంజీ కృష్ణ, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజ్,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్,ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, ధర్మవరం రాముడు, రవి కుమార్,దేవేందర్, శివ, శివ శంకర్ యాదవ్, ఉదయ్,లక్ష్మన్న,భాస్కర్, ఆకేపోగు వెంకట్,మధు, సురేష్,తీమోతి ఇతర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

### ప్రైవేటు పాఠశాలలో చదువుతే ర్యాంకులు మాత్రమే వస్తవి, ప్రభుత్వ పాఠశాలలో చదివితే జ్ఞానం తో పాటు జీవితంలో ఎదురయ్యే ఒడిద్దుడుకులని ఎలా అధిగమించాలో తెలుస్తుంది

### గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కావలి చెంద్రశేఖర్





**షాబాద్ జూన్ 9(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వసంత ఆధ్వర్యంలో "బడిబాట కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,హైతాబాద్ మాజీ సర్పంచ్ ఖజామియా పటేల్, హైతాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి శ్రీరాములు, ప్రవీణ్, రవి, నరసింహులు, గౌస్ పాషా, సత్తయ్య, యాదయ్య, కృష్ణ, గ్రామ కార్యదర్శి మహేందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్ద ధన్వాడ గ్రామంలో ఇంథనాలు ఫ్యాక్టరీ పెట్టవద్దు అంటూ కలెక్టర్, కి ఎస్పీకి వినతిపత్రం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 09:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న ఇంథ నాలు కంపెనీకి వ్యతిరేకంగా స్థానిక గ్రామాల ప్రజలు గత కొంత కాలంగా వ్యతిరేక ఉద్యమం చేస్తున్నారు, ధీనిలో భాగంగా ఈ నెల అనగా 04-06-2025 నాడు వేలాది మంది స్థానిక ప్రజానీకం వెళ్లి కంపెనీ ఏర్పాట్లను వారి సిబ్బంది కి మధ్య సమస్య పెరిగి విధ్వంసం చేయడం జరిగింది, దీనిపైన 40 మంది పైన కేసు నమోదు అయ్యింది. ధీనిలో స్థానిక ప్రజలతో పాటు ఎలాంటి సంబంధం లేని ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు,దీని విషయం పై సోమవారం గద్వాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆఫీస్ ల కు వెళ్లి ఎఫ్,ఆర్ ఐ,లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని ఈ ప్రాంతంలో ప్రజల నుంచి ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉన్నది కాబట్టి ఎట్టి పరిస్థితిలోను కంపెనీ పెట్ట రాదని వినతి పత్రం ఇస్తూ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాజోలి మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు,మహిళ లు యువత పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది, అలాగే తమ ఆవేదన ను జిల్లా కలెక్టర్ ముందు మహిళ లు చెప్పారు. స్థానిక గ్రామాల ప్రజలతో పాటు జోగులాంబ గద్వాల జిల్లా జేఏసీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## ప్రజారోగ్య సిబ్బందికి వైద్య శిబిరం

**చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్**



**చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ప్రజారోగ్య సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రకటనలు విడుదల చేశారు. పదవ తేదీ మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు మున్సిపల్ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ సెక్రెటరీ శ్రీదేవి పాల్గొంటారని వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## బేడ బుడగ జంగం విద్యార్థినికి ప్రతిభా పురస్కారం



**దేవరకద్ర జూన్ 9 ప్రజా జ్యోతి** బేడ బుడగ జంగం కులానికి చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బేడబుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ శాంతిచక్ర హాల్లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులు చేతుల మీదగా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి వాసి సిరిగిరి హేమకాంత్ పుష్పలీల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి, ప్రతిభ పురస్కార అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని సోమవారం అందజేశారు. సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై వారి ప్రతిభ పురస్కారాన్ని మేధావులు, విద్యావంతులు మోటి వేషన్ స్పీకర్స్ చేతుల మీదుగా అందుకుని సంబ రప డ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసిం, మాజీ

ఐడీఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, బేడ బుడగ జంగం జాతిపిత డాక్టర్ ఎన్ ఆర్ వెంకటేశం, బేడ బుడగ జంగం ఆణిముత్యం డిఎస్పి మదనం గంగాధర్, మోటివేషనల్ స్పీకర్ సిద్ద ఆర్ వెంకట్, సినీ హీరో నవీన్ రాజ్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్, ఆల్ ఇండియా బి బి జే ఉపాధ్యక్షులు తూర్పాటి పాండు, ముఖ్య అతిథులుగా పాల్గొని అద్భుతమైన సందేశంతో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.

### సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌లో అపరిశుభ్రంగా ఉండడంతోద మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో

# ఫిర్యాదు చేయడం జరిగింది




**కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్త చెదారం ఎక్కువగా ఉండటం సరైన సూపర్వైజర్ లేక కాలనీ అపరిశుభ్రంగా తయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం కాబట్టి ఇప్పుడే సరిగా లేకపోతే అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు.

దోమల మందు ఫాగింగ్ మరియు స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ కోరగా వెంటనే ఎంతమాలజీ అధికారులను వారు ఆదేశించడం జరిగింది.

జిహెచ్ఎంసి పార్కులో గతంలో బోర్ వేసేటప్పుడు వాకింగ్ ట్రాక్ తవ్వి మళ్లీ నిర్మించకుండా గుంతల గుంతలుగా ఉండటం వలన వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా మారింది . ఈ సమస్య కూడా పరిగణలో తీసుకుని వెంటనే ఆ ట్రాక్ను రిపేర్ చేయాలని కోరడం జరిగింది. అలాగే పార్క్ సెక్యూరిటీ రూమ్ పెచ్చులు ఊడిపోవడం వలన వచ్చేది వర్షాకాలం కాబట్టి ఆ రూమ్ కూలిపోయే అవకాశం ఉంది కావున దాన్ని కూడా కొత్త రూమ్ నిర్మించాలని ఉపక కమిషనర్ కోరడం జరిగింది. అట్టి పార్కులో ఎంట్రెన్స్ బోర్డు కూడా ఊడిపోవడంతో నూతన బోర్డు నిర్మించాలని ఉప కమిషనర్ కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడ ఉన్న ఈఈ గణేష్ మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ థహాశిల్దార్ కి వినతి పత్రం అంధిచిన మన్మర్రి గ్రామస్తులు

**క్రీడలు ఆడుకోవడానికి మరియు గ్రామ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఈవెంట్స్ ప్రాక్టీస్ చేసుకోవడానికి ఉపయోగపడే క్రీడా ప్రాంగనాన్ని సర్వేచేపించగలరని గ్రామస్థుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది**



**షాబాద్ జూన్ 9(ప్రజా జ్యోతి)** తమరితో మనవి చేయునది ఏమనగా మన్మర్రి గ్రామంలోని క్రీడ ప్రాంగణానికి సంబంధించిన భూమిని ప్రతి సంవత్సరం కొంత భూమిని చుట్టు ప్రక్కల వాళ్ళు కబ్జా చేస్తున్నారు , గ్రామ యువకులు వాళ్లను ప్రశ్నించగా వాళ్ళు భూతులు తిట్టడమే కాకుండా భౌతిక దాడులు చేయడానికి వస్తున్నారు, చాల మంది విద్యార్థులకు క్రీడలు ఆడుకోవడానికి మరియు గ్రామ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం

ఈవెంట్స్ ప్రాక్టీస్ చేసుకోవడానికి ఉపయోగపడే క్రీడా ప్రాంగణని సర్వేచేసికంచె వేపించగలరని కోరుతున్నాం అంటూ లెటర్ రాసి షాబాద్ థహాశిల్దార్ కి వినతి పత్రం అంధిచిన మన్మర్రి గ్రామస్తులు

## వీది నాటకం కోసం 25,000 వేల రూపాయలు అందజేసిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

**కంప్యూటర్ యుగంలో వీధి నాటకాలు నిర్వహించడం అభినందనీయం**

**కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**



**షాబాద్ జూన్ 9(ప్రజా జ్యోతి)** గత 10 రోజులగా కొందుర్గు మండల కేంద్రంలో ప్రదర్శిస్తున్న చిరుతల రామాయణం వీధినాటకం కోసం ఇరవై ఐదు వేల రూపాయలను అందజేసిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గా 25,000/-) నిర్వాహకులకు రాత్రి విరాళంగా ఇవ్వడం జరిగింది. నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపి సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జగమొల్ల దేవమ్మ గోపాల్, ఆకుల ఇస్తారమ్మ,మానయ్య ,నాయకులు గండేటి వేణుగోపాల్, సాయి, సచిన్,మోడ్స్ నర్సింలు, మల్లేష్, మోడ్స్ రాఘవేందర్,గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం

**పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనందిద్దాం: ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అజయ్**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం మురహరి దొడ్డి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ సందర్శన మరియు 5 సంవత్సరాలు పూర్తయిన విద్యార్థుల ఇంటింటి ప్రచారంలో భాగంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పించేలా వారితో మాట్లాడి, ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులపై పూర్తి నమ్మకం ఉంచి మీ పిల్లలను చేర్పించి, వారి ప్రగతిని మెరుగుపరుచుటలో ఉపాధ్యాయుల కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యం.ఆర్. అజయ్ మరియు ఉపాధ్యాయులు విద్యా వాలంటీర్ శ్ లక్ష్మి,అంగన్వాడి టీచర్ జయంతి పాల్గొన్నారు.

# రసాయనాల వినియోగం తగ్గించుకోవాలి

**వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ ప్రగతి కుమారి**

**ఊరెళ్ళ గ్రామంలో ఉత్సాహంగా రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు**



చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి): రసాయన ఎరువులు పరిమితికి మించి వాడరాదని, తద్వారా అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ ప్రగతి కుమారి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఉరెల్ల వార్డులో ప్రొఫెషన్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట శాస్త్రవేత్త కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ ప్రగతి కుమారి పాల్గొని మాట్లాడుతూ... రసాయనాల వినియోగం తగ్గించుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. వ్యవసాయంలో సరైన సాగు పద్ధతులు పాటించాలని వాటి ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. గ్రామంలోని పలు పంటల మీద అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు వాటి ప్రాముఖ్యత ఎంత మోతాదులో ఎరువులు వాడాలో భూసారాన్ని ఏ విధంగా పెంచుకోవాలో వివరించారు. అధిక దిగుబడులు ఎలా రాణించాలో శాస్త్రీయంగా రైతులకు వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ జె రవీందర్ మాట్లాడుతూ... మట్టి నమూనా సేకరణ ప్రాముఖ్యత తెలియజేస్తూ ఈ వానాకాలం పంట నుండి మట్టి పరీక్ష చేసుకొని సరైన మోతాదులో రసాయనికి ఎరువులను సేంద్రియ ఎరువులతో కలిపి పంట దిగుబడులను పెంచుకోవాలని తెలియజేశారు. గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని ఏ విధంగా నివారించాలో తెలియపరిచారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం ప్రతిభ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేస్తూ సుస్థిర వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. నచ్చింది విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క సందేహాలను శాస్త్రవేత్తలతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 2026 ప్రీ రివిజన్ కార్యాచరణ సిద్ధం చేయాలి

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**







నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా,ప్రీ రివిజన్ 2026 ప్రీ రివిజన్ కార్యాచరణ ప్రణాళిక,తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి.అమరేందర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2026 ప్రీ రివిజన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, 1200ల కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్లను గుర్తించి అదనంగా పోలింగ్ బూతుల ఏర్పాట్లకు ప్రతిపాదనలను ఈనెల 20వ తేదీ నాటికి పంపించాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఈనెల 25వ తేదీ నాటికి పోలింగ్ బూత్ అధికారులకు ఐడెంటిటీ కార్డులను అందజేయాలని అదనంగా ఏర్పాటు కానున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియలను ప్రణాళికబద్ధంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వర్తించే ఓటర్ నమోదు ప్రక్రియతో పాటు,నూతన పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారుల ఏర్పాట్ల కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవికుమార్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌ల పంపిణి



నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీసులో నేడు (10.6.25) మంగళవారం మధ్యాహ్నం 3.00..గంటలకు.ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని గౌరవ సభ్యులు, మరియు విలేఖరులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగరని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం సిబ్బంది సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం

**జడ్చర్ల మున్సిపాలిటీలో 26 వ వార్డ్ లో బడిబాట కార్యక్రమం...**

జడ్చర్ల జూన్ 9 (ప్రజాజ్యోతి) పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, ఎంఈఓ మంజుల దేవి అన్నారు. సోమవారం రోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణంలోని 26వ వార్డు మున్సిపాలిటీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులపై పూర్తి నమ్మకం ఉంచి మీ పిల్లల భవిష్యత్తు కొరకు వారి యొక్క ప్రగతిని మెరుగుపరచటంలో ఉపాధ్యాయుల కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల యొక్క పిల్లలకు దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగైన అందించడమే కాకుండా వారి యొక్క సదుపాయలను కల్పిస్తుందనీ తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి



నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి సోమవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును రాష్ట్ర సచివాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీహరికి మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టొద్దు

**జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నేటి ప్రజావాణికి 35 ఫిర్యాదులు**



నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో పెట్టొద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు.వివిధ సమస్యలపై 35 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వస్తుంటారని ఈ విషయంలో అధికారులు సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు .సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్ట దంతో పాటు క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మండలాలకు బదిలీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.అమరేందర్,దేవ సహాయం వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సెక్షన్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ సాంస్కృతిక శిబిరం



నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి సాయిలహరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నెల రోజులుగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది.నెల రోజులుగా విద్యార్థులకు కూచిపూడి, భరతనాట్యంతో పాటు ఫోక్ సాంగ్ లపై శిక్షణను అందించారు.ఈ సందర్భంగా సాయి లహరి ఆర్ట్స్ అకాడమీ శిక్షకుడు పోలోజు సత్యం మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో చాలా సంవత్సరాల నుండి సాయిలహరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణను అందిస్తున్నామని,సంస్థ తరపున దేశ,విదేశాలలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చామని సాయి లహరి ఆర్ట్స్ అకాడమీ ఆదరిస్తున్న సేవలకు ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క**

**పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి.**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి.**

**జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పునఃప్రారంభం చేయాలి.**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**








నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్09:

నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క,ఎస్ కే. రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని,చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

అంగన్వాడీలను బలోపేతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడీలను ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న కేంద్రాలను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు.అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ,

100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించి చర్చించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టరులు ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు.110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, పీఆర్ ఈ.ఈ. హీర్యా నాయక్, డీఈఓ గోవిందరాజులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మార్పు ఫలాలు ఇప్పుడే అందుతున్నాయి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు





మహబూబ్ నగర్ జూన్ 9 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) మహబూబ్ నగర్ లో మార్పు మొదలైందని, దాని ఫలాలు ఇప్పుడే అందుతున్నాయి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని తిరుమల హిల్స్ లో స్థాపించిన రిషి జూనియర్ కళాశాల బాలికల క్యాంపస్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలను మంజూరు చేయించడం జరిగిందని, మంచి మంచి విద్యాసంస్థలు మన మహబూబ్ నగర్ కు వస్తున్నాయని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాలను తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ అభివృద్ధికి ఏమి కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. 149 మున్సిపాలిటీలలో ఒకటిగా ఉన్న మహబూబ్ నగర్ ఇప్పుడు 16 మున్సిపల్ కార్పొరేషన్ లలో ఒకటిగా మార్చుకున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అత్యధిక సంఖ్యలో నిధులు తెచ్చి మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా మారినందుకే మనకు ఐఐఐటి కళాశాల మంజూరు కావడం జరిగింది అని ఆయన చెప్పారు. ఎంతోమంది విద్యార్థులను ఇంజనీర్లు గా, డాక్టర్లు గా తయారు చేసిన రిషి జూనియర్ కళాశాల తిరుమల హిల్స్ లో నూతన క్యాంపస్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ లోనీ నారాయణ శ్రీ చైతన్య కళాశాలల కంటే అత్యుత్తమమైన విద్యను మన మహబూబ్ నగర్ లో ఉన్న కళాశాలు అందిస్తున్నాయని ఆయన చెప్పారు. రెండు సంవత్సరాలు కష్టపడితే మీ జీవితం గొప్పగా ఉంటుందని, సమయం వృధా చేస్తే , జీవితంలో చాలా కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. మీరు గొప్పగా ఎదగాలని, మీ తల్లిదండ్రులు మీపై ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కష్టపడి చదువాలని, లక్ష్యం మీద మీ ద్యాస ఉంచాలని ఆయన సూచించారు. మన మహబూబ్ నగర్ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు సైతం 114 మంది ఎప్సెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించారని, ఇది మన ప్రభుత్వ కళాశాలల విజయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మోహన్ రెడ్డి, చంద్రకళ వెంకటయ్య, లక్ష్మణ్, లీడర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కగూడ గ్రామంలో బీసీ సేన కమిటీ విజయవంతం

**జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో బీసీసేన మండల మహిళాఅధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీల ఎన్నిక**

**అధ్యక్షురాలుగా వడ్డె భీమమ్మకు నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్**





షాబాద్ జూన్ 9(ప్రజా జ్యోతి ) బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్, జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడెం గ్రామంలో కమిటీలు వేయడం జరిగింది. ఉపాధ్యక్షురాలు బాలమణి యాదవ్ నస్రిన్,ప్రధాన కార్యదర్శి బోయ సంతోష,కార్యదర్శి కురువజయమ్మ, కోశాధికారిగా కురువ రాధమ్మ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది,ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి గ్రామ%శీ%లో మహిళలందరూ చైతన్యం కావాలని గ్రామాలలో 50 శాతం మన బీసీలే ఉన్నారు,కానీ మన బీసీలకు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి మహిళలందరూ ఏకమై మనహక్కుల కోసం నేను సైతం నాఊరికోసం అని ప్రతి మహిళ నడుంబిగించి ముందుకు రావాలన్నారు.జాతీయఅధ్యక్షులు బర్కకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ,గ్రామకమిటీలు వేస్తున్నాముమీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి జిల్లాఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్,నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప కార్యవర్గ సభ్యులు కురుమయ్య, ప్యాటశ్రీకాంత్, లాలు గ్రామ పెద్దలు యాదయ్య మరియు నర్సింలు గ్రామ మహిళలు పురుషులు తదితరులు పాల్గొన్నారు

# కోట్ర వెంకటేశ్వర్లు రెండు కళ్ళ దానం!





నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ పట్టణంలోని నల్లవెల్లి రోడ్ లో కొట్ర వెంకటేశ్వర్లు (71) సోమవారం గుండె పోటుతో చనిపోయారు.ఆయన భార్య కోట్ర శశికళ, కుమారులు కొట్ర సుమన్,మనోహర్, మధు,భరత్ ,కూతురు జయలక్ష్మి తమ తండ్రి నేత్ర దానం చేయాలని సంకల్పించుకున్నారని స్థానిక ఆప్తాలమిక్ అధికారి కొట్రబాలాజీ సంప్రదించారు.

నేత్రాధికారి వెంటనే మహబూబ్ నగర్ లో గల జిల్లా అందత్వ నియంత్రణ సంస్థను సంప్రదించి, మహబూబ్నగర్ జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారు శివ కుమార్ నేత్రదాన బృంద అధికారిని పిలిపించి కొట్ర వెంకటేశ్వర్లు రెండు నేత్రాలలోని కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా కొట్ర బాలాజీ మాట్లాడుతూ నేత్రదానం మహాదానం అని,ప్రతి ఒక్కరూ దీనిని స్ఫూర్తిగా తీసుకొని, చనిపోయిన తర్వాత నేత్రాలను దానం చేయాలని ఎవరైనా చనిపోయిన తర్వాత నేత్రదానం చేయాలంటే వెంటనే వైద్య ఆరోగ్య శాఖ వారికి సమాచారం ఇవ్వాలని,చనిపోయిన తర్వాత కేవలం 6గంటల లోపే నేత్రదానం చేయడానికి అర్హులని,మృతి చెందిన వారి తలకింద దిండు పెట్టాలని,తడి ఆరిపోకుండా రెండు కళ్ళపై దూది నీళ్లలో ముంచి కండ్లపై ఉంచాలని,ఆగదిలో ఫ్యాన్ వేయకూడదని,ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులకు నేత్రదాన ధృవ పత్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో బొద్దు రమణ,ఆలిశెట్టి,నరేష్, బిళ్ళకంటి హరిబాబు,రాధాకృష్ణ,ఆకారపు విశ్వనాథం ,మధు,భరత్,మనోహర్,సుమన్,కూన యలక్ష్మి పాల్గొన్నారు.

## భూసేకరణ పునరావాస పునరుపాది కల్పన పై సమీక్షా సమావేశం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్09: నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో సోమవారం సాయంత్రం భూసేకరణ పునరావాస పునరుపాది కల్పన పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఇటీవలే నిర్వహించిన గ్రామ సభలు, భూసేకరణ సర్వే పై వచ్చిన నోటిఫికేషన్ల పై చర్చించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ.. భూసేకరణలో పునరావాసం మరియు పునరుపాది" అనేది భూసేకరణ ప్రాజెక్టుల ద్వారా నిర్వాసితులైన వ్యక్తులు లేదా కుటుంబాలకు మద్దతు అందించే ప్రక్రియను సూచిస్తుందని తెలిపారు. ఇందులో న్యాయమైన పరిహారాన్ని నిర్ధారించడం వారి పునరావాసం కోసం తగిన సౌకర్యాలను అందించడం, తరచుగా సేకరణ తర్వాత వారి సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకోవడం వంటివి ఉంటాయన్నారు. భూ సేకరణ చేసినప్పుడు పట్టాదారులు తమ భూములు కోల్పోతే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. కానీ భూ సేకరణలో మొత్తం భూమితో పాటు జీవనోపాధిని కోల్పోయిన వారికి ఆర్ అండ్ అర్ చట్టం వర్తిస్తుందని తెలిపారు.వచ్చిన 13 నోటిఫికేషన్ల లో 12 మంది కి ఆర్ అండ్ అర్ చట్టం వర్తిస్తుందని అదనపు కలెక్టర్ పునరావాస పునరుపాది కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామచంద్రనాయక్, సెక్షన్ అధికారి శ్రీధర్ సభ్యులు సతీష్ కుమార్, పడాకుల శ్రీనివాసులు, నారాయణపేట,మక్తల్ , ఉట్కూర్, తహసిల్దారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామానికి చెందిన జేగల్ల పద్మ వయసు 35 సంవత్సరాలు వృత్తి కూలీ. తన భర్త శంకరయ్య వయసు 40 సంవత్సరాలు. తాము ఇద్దరము మూడు నెలల నుండి శంషాబాద్ లోని ఒక తోటలో కూలిగా పనిచేస్తూ అక్కడ నివసిస్తున్నామని తెలిపారు. జూన్ 8వ తేదీన సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తమ స్వగ్రామమైన మిర్జాగూడ కు వచ్చామని ఇంట్లో లైట్ స్విచ్ వేయగలరు శంకరయ్య ఇంట్లోని విద్యుత్ మీటర్ వద్ద సమస్య ఏంటో పరిశీలించేందుకు వెళ్లగా అక్కడ అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారని తక్షణమే శంకరయ్యను సమీపంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించామని అయితే అక్కడ వైద్యులు శంకరయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేద ప్రజల జీవన మార్పునకు నాంది పలికిన ఎర్రజెండా సిపిఐ వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ



**నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి** పేద ప్రజల జీవన మార్పునకు నాంది పలికింది ఎర్రజెండానే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనరసింహ అన్నారు.

సోమవారం తాడూరు మండలం నాగదేవపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని అన్యాయం దోపిడీ అణిచివేత ఉన్నంతకాలం ఎర్రజెండా సిపిఐ ఉంటుందన్నారు.పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వం వహించి వేలాది ఎకరాల భూమి పేదలకు పంచిందని,ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిందని ఆ పోరాటాల ఫలితమే గ్రామీణ జనం కమ్యూనిస్టు పార్టీకి బలంగా ఉన్నారని,ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే ,ఎదిరించే,పోరాడే తత్వాన్ని నేర్పిందని కమ్యూనిస్టులు లేకుండా చేయాలని కుట్రలు చేసిన వారిని ఇండ్లకే పరిమితం చేసిన పోరాట పటిమా నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజలదని అన్నారు.ఇందిరాగాంధీ ప్రధానమంత్రి హయాంలో కమ్యూనిస్టుల మద్దతుతో ఆ ప్రభుత్వం ఏర్పడితే ఏ పదవి ఆశించకుండా కమ్యూనిస్టులు సీలింగ్ భూములు గైరాన్ భూములను,పేదలకు ఇండ్లు ఇవ్వాలని కొట్లాడి సాధించింది కమ్యూనిస్టులని అన్నారు.నేడు ఉన్న ఉపాధి హా,మీ చట్టం, సమాచార హక్కు చట్టం,అటవీ సంరక్షణ చట్టం 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు సిపిఐ మద్దతుతోనే సాధ్యం అయ్యిందన్నారు.రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడి ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది ఏ ఒక్కటి అమలుపరచడం లేదు.రైతు రుణమాఫీ సక్రమంగా చేయలేదని రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ చేయాలని,రైతు భరోసా అందరి రైతులకు వేయాలని,రేషన్ కార్డులు కొత్త పింఛన్లు ప్రస్తావనే లేదని పింఛన్లు పెంచి ఇస్తామన్న హామీ అటకెక్కిందని,వీటన్నీటిని అమలు కోసం మరెన్నో ఉద్యమాలకు సిపిఐ సిద్ధంగా ఉన్నదని ప్రజలందరూ కూడా సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వార్ల వెంకటయ్య,కొమ్ము భరత్,కుద్బుద్దీన్ లు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సు నిర్వహణ

**భూ సమస్యలపై ప్రజలకు అవగాహన .**

**తహశీల్దార్. కే శివ శ్రీనివాస్**



**కల్హేర్ 9. జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి సదస్సులో కల్హే ర్ తహశీల్దార్ కె.శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న భూభారతి సౌకర్యాన్ని అందిపుచ్చుకోవాలని సాదా బైనా. భూమి మార్పిడి వారసత్వానికి సంబంధించిన హక్కులు పేరులోత ఏమైనా మార్పులు చేర్పులు మీ ఇస్తరణంలో తప్ప ఎక్కువ పంటి సమస్యలపై బీబీపేట్ గ్రామానికి చెందిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మాట్లాడుతూ.. భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి, డేవిడ్, లక్ష్మణ్ . దగ్గర్లోని గ్రామానికి చెందిన రైతులు ప్రజలు గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## లోక్అదాలత్‌తో కేసులు సత్వర పరిష్కారం

**విశ్రాంత న్యాయమూర్తి కే లక్ష్మణ్**

**లోక్ అదాలత్ లో 129 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం**






**చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి):** లోక్అదాలత్‌తో కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని విశ్రాంత న్యాయమూర్తి కే లక్ష్మణ్ తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కోర్టు భవన సముదాయంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి కే లక్ష్మణ్ పాల్గొని వారు మాట్లాడుతూ... కేసుల సత్వర పరిష్కారం కొరకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ట్రాఫిక్ సిఐ వెంకటేశం మాట్లాడుతూ.. ఈ లోక్ అదాలత్ సోమవారం నుండి శనివారం వరకు నిర్వహిస్తారన్నారు. మొదటిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ 129 కేసులు పరిష్కరించారు. కక్షిదారులు 3,48,000 జరిమానా చెల్లించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 15 కేసులను పరిష్కరించి 19500 రూపాయలు జరిమానాలు చెల్లించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ చందర్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై శాశ్వత పరిష్కారానికి కృషి రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదోర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ,రమేష్, నరసింహారెడ్డి,కృష్ణ గౌడ్,సత్యం, నరసింహ,పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపల్లి ఓటర్లను చీల్చొద్దు

**చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి**

**ఇబ్రహీంపల్లి ఓట్లను రామన్నగూడలో చేర్చొద్దని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**



**చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి):** ఇబ్రహీంపల్లి వార్డులో ఓట్లను చీల్చోద్దని చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మా గ్రామ పంచాయతీ ఓటర్లను విడదీయొద్దని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీ ప్రజలను మూడు ముక్కలుగా చేయొద్దని మా ఓట్లను రామన్నగూడలో కల్పవద్దని కోరారు. ఆ గ్రామంలో ఇప్పటికీ 1000 ఓట్లు ఉన్నాయని మా యొక్క వార్డ్ కు సరిపడా ఓటర్లను చేవెళ్ల నుంచి కలపాలని విన్నవించుకున్నారు. మా గ్రామ ఓటర్లను మూడు ముక్కలుగా చేస్తే అభివృద్ధిలో వెనుకబడి పోతామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిలు, పైండ్ల బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, బి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, దర్శన్ గౌడ్ వెంకట్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, ఎండి దాతర్, ఎండి ఉస్మాన్, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 61 ఫిర్యాదులు

**ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి , జూన్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఐ సి సి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. అందులో రెవెన్యూ 15 , సివిల్ సప్లై 4 ,సర్వే ల్యాండ్ 5, పంచాయతీరాజ్ 8, పెన్షన్స్ 7, మున్సిపల్ 4 , విద్యాశాఖ 2, మత్స్యశాఖ 5, వైద్య ఆరోగ్య 2, ఇతర 9 మొత్తం 61 అందాయని పేర్కొన్నారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు మాధురి చంద్రశేఖర్ లతో పాటు డి ఆర్ ఒ పద్మజ రాణి ఫిర్యాదులను స్వీకరించారు.




ప్రజావాణి లో అందిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఇందిరమ్మ ఇండ్ల పథకం**

# ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ చారి**



**కల్హే ర్ 9. జూన్ ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇండ్ల భూమి పూజ నిర్వహించి లబ్ధిదారులకు అందించడం జరిగిందని గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి ఇట్టి కార్యక్రమానికి భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు ప్రస్తుతం కలిహేరు గ్రామానికి 30 మంది లబ్ధిదారులను మొదటి విడతగా ఎన్నిక చేసినట్లు సూచన అభిప్రాయంలో తెలపడం జరిగింది . ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి కార్యక్రమాన్ని బలహీన బడుగు బీద. పూర్తిగా ఇండ్లు లేని కుటుంబాలు ఇంద్రమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హత ఉండి ఇంద్రమ్మ ఇల్లు రాని వాళ్ళు తమ యొక్క పూర్తి వివరాలు సమాచారంతో స్థానిక ఎంపీడీవో గారిని గాని సంప్రదించి సమస్యలను నీ వృత్తి చేసుకోగలరని తెలిపారు. ఈరోజు మీసాల లక్ష్మి సంబంధించిన లబ్ధిదారుని యొక్క ఇంద్రమైండ్ల యొక్క గృహ నిర్మాణ పూజ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**మంత్రులను కలిసిన**

# మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్09:** కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను డా. బీఆర్. అంబద్కర్ సచివాయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరికి మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి.. పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును డా. బీఆర్. అంబద్కర్ సచివాయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరికి మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

**హాఫీస్ పేట్ డివిజన్ మొత్తం**

# సమస్యల మాయం

**బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్**




**శేరిలింగంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ముఖ్యంగా రోడ్లను ఆక్రమించడం వల్ల అంబులెన్స్, వాహనాలు పోయే పరిస్థితి అక్కడే లేవు,అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ చందనగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హాఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమైయం అయ్యింది అన్ని అన్నారు. ఈ యొక్క సమస్యలను అధికారులుగాని, నాయకులు గాని పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా నాయకులు, అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచైయండి అన్ని అన్నారు. లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సదుపాయాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 9(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కావలసిన సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా అధికారుల సూచించారు. అదేవిధంగా అవసర విభాగాలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రి తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా మరమ్మత్తులు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య ఉన్నారు.

## పోలీస్ ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

**ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి**

**అడిషనల్ ఎస్.పి సి. హెచ్.రామేశ్వర్**



**నాగర్ కర్నూల్, జూన్ 09 ప్రజా జ్యోతి:** ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్.పి సి.హెచ్ రామేశ్వర్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది ఫిర్యాదు దారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.నేటి ప్రజవాణి లో భూతగాదాల గురించి06,తగు చర్యకు న్యాయం గురించి 04,భార్యాభర్తల పంచాయతీలకు 02 వినతులు వచ్చినట్లు పి.ఆర్.ఓ కార్యాలయం అధికారులు తెలిపారు.

# జియోసైన్సెస్‌లో భవిష్యత్తు గమనానికి
# భారత్ బాటలు

**మొదటి పేజీ తరువాయి...**

ఈటల రాజేందర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణలో శాస్త్ర, సుస్థిరత, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించే కొత్త శకంలోకి భారత్ ప్రవేశిస్తోందని అన్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, విపత్తుల నివారణ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి  వినూత్న సాధనాలను అందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాలను సాధించడంలో భూభౌతికశాస్త్రం పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ) తన 175వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సరైన సమయంలో ఈ సదస్సును నిర్వహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్ దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ మైలురాయిని ఆయన ఒక నిదర్శనంగా అభివర్ణించారు.

కొండచరియలు విరిగిపడడాన్ని ముందుగా సూచించే జాతీయ కేంద్రం ఏర్పాటు, విపత్తు సంసిద్ధతను మెరుగుపరచడానికి ఇటలీతో ఇటీవలి అవగాహన ఒప్పందం (ఎంఓయు) సహా భారత్ సాధించిన ప్రధాన పురోగతుల్ని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు. పర్యవేక్షణ వ్యవస్థలను విస్తరించాలని, ముందస్తు హెచ్చరికలకు సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రపంచ విద్య, పరిశోధనల్లో పెరుగుతున్న భారత్ ప్రాబల్యాన్ని మంత్రి ప్రస్తావించారు, క్యూఎస్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025 లో భారతీయ సంస్థల పెరుగుదల 318% ఉన్నట్టు పేర్కొన్నారు. ఐఐటీ సీట్లను రెట్టింపు చేయడం, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ను ఏర్పాటు చేయడం సైన్స్ అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు.

నిక్షిప్త ఖనిజ వనరులను అంచనా వేయడం, భూకంప సమాచారాన్ని మరింత కచ్చితత్వంతో వివరించడం సహా మెరుగైన అన్వేషణ కోసం కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని శ్రీ కిషన్ రెడ్డి జియో సైంటిస్టులను కోరారు. రూ.10,300 కోట్లతో చేపట్టిన ఇండియా ఏఐ మిషన్, రూ.6,000 కోట్లతో చేపట్టిన నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల గురించి ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు.



కీలక ఖనిజాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను వివరిస్తూ, కృత్రిమ మేధ ఆధారిత, శుభ్రమైన, సమర్థవంతమైన అన్వేషణ పద్ధతుల ద్వారా లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడాన్ని బట్టి భారత ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వం, విద్యాసంస్థలు , పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాల కోసం సహకారం, సుస్థిరతతో పాటు నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మినరల్ ఎక్స్ ప్లోరేషన్ హ్యాకథాన్ ను ఒక విజయవంతమైన నమూనాగా ఉదహరించారు. అలాగే స్థానిక సముదాయాలకు లాభదాయకంగా ఉండేలా, పర్యావరణాన్ని పరిరక్షించేలా బాధ్యతాయుతమైన గనుల తవ్వకం విధానాల ప్రాముఖ్యతను కూడా ఆయన స్పష్టం చేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈటల రాజేందర్ ప్రసంగిస్తూ, "జియోసైన్స్ ఒక మార్పు దశలోకి ప్రవేశిస్తోంది. ఇక్కడ సంప్రదాయ  పద్ధతులు కృత్రిమ మేధ ఆధారిత అంచనా నమూనాలు, క్వాంటమ్ సెన్సింగ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కలిసి వనరుల అన్వేషణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వికసిత భారత్ నిర్మాణానికి దోహదం చేస్తాయి" అని అన్నారు. ఖనిజ భద్రత, పర్యావరణ సుస్థిరత, ప్రకృతి వైపరీత్యాల సన్నద్ధతకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో జియోసైంటిఫిక్ పరిశోధన కీలక పాత్రను ఆయన వివరించారు.  భూ ప్రమాదాల అంచనాలు, ఖనిజ అన్వేషణలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ)  కృత్రిమ మేధను, మెషీన్ లెర్నింగ్ ను వినియోగించడాన్ని ప్రశంసించిన శ్రీ రాజేందర్, డేటా ఆధారిత అన్వేషణ, సుస్థిర వనరుల నిర్వహణలో భారత్ ప్రపంచ అగ్రగామి కాగలదనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ కిషన్ రెడ్డి అంతకుముందు  శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) లో కొత్తగా ప్రవేశపెట్టిన రెండు హైడ్రోస్టాటిక్ డ్రిల్ రిగ్ లను ప్రారంభించారు, ఇది  భారత్ భౌగోళిక శాస్త్ర సామర్థ్యాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అత్యాధునిక జియోఫిజికల్ టూల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అన్వేషణ నమూనాలతో ఏర్పాటు చేసిన నెక్స్ట్ జనరేషన్ జియోఫిజిక్స్ ఎక్స్ పో పెవిలియన్ ను కూడా శ్రీ కిషన్ రెడ్డి  ప్రారంభించారు. కీలకమైన ఖనిజ వనరుల సుస్థిర అభివృద్ధి కోసం భారతదేశ దార్శనికతకు మద్దతు ఇచ్చే అగ్రగామి సాంకేతిక పరిజ్ఞాన నమూనాలపై లైవ్ ప్రదర్శనలను కూడా ఈ పెవిలియన్లో ఏర్పాటు చేశారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భారత్ తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, రష్యా, అమెరికా, పోలాండ్, మలేషియా, సింగపూర్ దేశాలకు చెందిన ప్రముఖ జియో సైంటిస్టులు, పరిశోధకులు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొంటున్నారు.. అధునాతన జియోఫిజికల్ టెక్నాలజీలు, ఏఐ/ఎంఎల్ ఇంటిగ్రేటెడ్ ఎక్స్ ప్లోరేషన్ మోడల్స్, హై రిజల్యూషన్ సబ్ సర్ఫేస్ ఇమేజింగ్, డేటా ఆధారిత ఖనిజ అన్వేషణ లక్ష్యాల నిర్దేశంపై సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు.

జీఎస్ఐటీఐ మిషన్-5 (ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ ఎస్.రవి, జిఎస్ఐ డైరెక్టర్ జనరల్ శ్రీ అసిత్ సాహా, జిఎస్ఐ (దక్షిణ ప్రాంతం) అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్.డి.పట్నాజే,  సీనియర్ అధికారులు, అంతర్జాతీయ ప్రతినిధులు, ప్రముఖ భౌగోళిక శాస్త్ర నిపుణులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# విద్యార్థులకు నాణ్యమైన
# విద్యను అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**

బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే.ప్రభుత్వ లక్ష్యమని,ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం కానున్నాయని,నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సౌకర్యాలు,నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని ప్రభుత్వ ఆకాంక్ష అని,మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రభుత్వ ముఖ్యమంత్రి లక్ష్యమని,అందుకు అనుగుణంగా జిల్లాల్లో అధికారులు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు,మిల్లులు,గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మహిళలను భాగస్వామ్య చేసేలా అవసరమైన ఏర్పాట్లను చేయాలని కలెక్టర్లకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పూర్తిగా జిల్లాల అధికారులు కట్టుబడి పనిచేయాలని,అదేవిదంగా అంగన్వాడీలు ఈనెల 11వ, తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని,ఎక్కడైనా శిధిలావ్యవస్థలో భవనాలలు ఉంటే  వినియోగించోద్దని సూచించారు.గ్రామాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అద్దె భవనాలను గ్రామంలో ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనాల్లో కి మార్చాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా 1000 అంగన్వాడీ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లుపై ఈ విధంగా వివరించారు. జిల్లాలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు అవసర మైన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను ఈనెల 12వ తేదీ పాఠశాలల పునః ప్రారంభం నాడు ప్రతి విద్యార్థికి అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలు పాఠశాలలకు చేర్చడం జరిగిందని,గత విద్యా సంవత్సరంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించడం జరిగిందని,ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసి,మెరుగైన విద్యను అందించేందుకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టామన్నారు.ఈ నెల 12వ,తేదీన పాఠశాలల పున ప్రారంభం రోజును పండుగ వాతావరణం లో నిర్వహించేలా ఇదివరకే జిల్లా విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి,ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తిస్తున్నామని,బడిబాట ద్వారా అంగన్వాడి నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టామని,బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయనున్న పెట్రోల్ పంపు కు అవసరమైన స్థల సేకరణను పూర్తి చేస్తామని, జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనం నిర్మాణాన్ని నవంబర్ నాటికి పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల 11 నుండి ప్రారంభం కానున్న అంగన్వాడీ కేంద్రాలు, 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభానికి కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని,ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని జిల్లాలో ఎక్కడైనా అంగన్వాడి భవనాలు,పాఠశాలలు,గురుకులాల్లో శిథిల వ్యవస్థకు చేరిన తరగతి గదులు ఉంటే అలాంటి తరగతి గదిలో విద్యార్థులను కూర్చోబెట్టకుండా చూస్తామని కలెక్టర్ వివరించారు.